

MJR ADS, 9849222678



# హైదరాబా... ఆంధ్ర...

30 నవంబరు 2006 | గురువారం


## 'చిరు'దీపం

## కొడిగట్టిపోతోంది

**అరుదైన వ్యాధితో ఓ బాలిక జీవన పోరాటం**

**25 లక్షల మందిలో ఒకరికే వచ్చే అవకాశం**



చికిత్స పొందుతున్న యమున

ఈ పాప పేరు యమున. వయసు పదమూడు. ఊరు వరంగల్ జిల్లా హరిపిరాల. ఏడో తరగతి చదువుతోంది. తండ్రి శ్రీనివాస్ మోటర్ వైండింగ్ హెల్పర్... తల్లి కనకమాలక్ష్మిది కుట్టుపని.. పదోపరకో సంపాదన. ఏడాదిగా యమున అనారోగ్యంతో మంచంలోనే ఉంది. ఈమె వైద్యం కోసం తల్లిదండ్రులు పడని పాట్లు లేవు. మొదట వరంగల్‌లో.. ఆ తరువాత ఖమ్మంలో వైద్యం చేయించారు. ఎక్కడా ఆరోగ్యం కుదుట పడకపోవడంతో సెప్టెంబర్‌లో నగరంలోని రెయిన్‌బో ఆస్పత్రిలో చేర్పించారు. రోజుకు ఆరువేల రూపాయల మందులు... వీరి స్థోమతకు మించిన పనే అయినా ఇప్పటి వరకూ అప్పోసొప్పో చేసి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఇంకా మూడు లక్షలకు పైగా వెచ్చిస్తే గానీ యమున ఆరోగ్యం కుదుట పడదు..

ఇంతకీ యమునకు వచ్చిందేమిటి..

**25 లక్షల మందిలో ఒకరికి మాత్రమే సోకే 'మాలిగ్నెంట్ ఆటో ఇమ్యూన్ హిమోలిటిక్'** అనే రక్త సంబంధ వ్యాధితో యమున బాధపడుతోంది. రక్తంలో హిమోగ్లోబిన్ మూడున్నర శాతానికి పడిపోయింది. శరీరంలో రక్తం తగ్గడంతో ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వచ్చి, పై దవడ దంతాలు ఊడిపోయాయి. రానురాను ఈ పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని ఈమెకు చికిత్స చేస్తున్న డాక్టర్ డి.రమణ చెప్పారు.

ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు సిఫార్సుతో సిఎం సహాయ నిధి నుంచి లక్ష రూపాయల సహాయం ఇప్పటికే అందింది. అందినకాడికి అప్పులు చేసిన యమున తల్లిదండ్రులకు ఇంకా తెచ్చి వైద్యం చేయించుకొనే స్థోమత లేదు. దిక్కులేని స్థితిలో ముక్కుపచ్చలారని పసిబిడ్డను కళ్లముందే చంపుకోలేక దాతల కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు.. దయగలవారెవరైనా ఉంటే 9989644416 నెంబర్‌కు ఫోన్ చేసి రెయిన్‌బో ఆస్పత్రి ఎడీను సంప్రదించాల్సిందిగా వారు అర్థిస్తున్నారు.

- ఆన్‌లైన్, సిటీబ్యూరో

## వామ్మో...

# పాతబస్తీనా!

**హడలెత్తుతున్న విద్యుత్ సిబ్బంది**

**వసూళ్లకు వెళితే దేహశుద్ధే.. సిబ్బంది మొర ఆలకించేదెవరు..?**

**పోల్‌మౌంటెడ్ మీటర్లకు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల చెక్**



**మళ్లీ బు బూచి** | ఎర్రగడ్డ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి బుధవారం సాయంత్రం బాంబు బెదిరింపు రావడంతో పోలీసు జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్సున్న బాంబ్‌స్క్వాడ్

# ...ఈడ సచ్చినా కేసే!



- ఔటర్ తెచ్చిన తంటా
- హిమాయసాగర్ శ్మశానంలో రగడ
- శవాన్ని పూడ్చేందుకు వీల్లేదు : అప్పా
- ఈ స్థలం కానానిదే : ఎమ్మార్వో
- మృతుడి కుటుంబంపై కేసులు

...వివరాలు 11లో



పెట్రో ధర...

పెదవి...

నేటి అర్ధ...

ఆటో...


## పదవీ విరమణ...



శ్రీమతి & శ్రీ C. ...

SH...

Office of the Commissioner & I...
Stamps Dept., NBK Complex...

విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసి... విరమణ చేయుచున్న శుభసందర్భంలో మీ... భావి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసం...

• SAI'S LANDSCAPE & HOMES • S...
Flat No. 201, Sai Sri Arca...
KPHB, Hyd-72. Ph : 231...